www.prajasakti.com
ప్రజాశక్తి
గురువారం 9 నవంబర్ 2023

ఫుడ్ ప్రాసెసింగ్ పై అవగాహన

ప్రజాశక్తి-పొదలకూరు: స్థానిక వెలుగు కార్యాలయంలో ఉమెన్ లీడ్ ఎంటర్ ప్రైజెస్ లబ్ధిదారులకు ఫుడ్ ప్రాసెసింగ్ పై బుధవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం మహిళలను లక్షాధికారులుగా, పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడం ముఖ్యోద్దేశమని ఫుడ్ ప్రాసెసింగ్ డిస్టిక్ రిసోర్స్ పర్సన్ భాను చంద్ర పేర్కొన్నారు. ఇందులో భాగంగా డ్వాక్రా మహిళలకు వ్యక్తిగతంగా 2 లక్షల నుంచి 10 లక్షల వరకు బ్యాంకు ద్వారా 35 శాతం సబ్సిడీతో లోన్లు ఇప్పిస్తున్నమని చెప్పారు. అవసరమైన లబ్ధిదారులు వ్యక్తిగత యూనిట్ పెట్టుకోవడానికి స్థానిక వెలుగు ఆఫీసులో గాని, లేదా తమ ఫోన్ నెంబర్ 8555973198 ద్వారా కానీ సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక ఎపిఎం, సీసీలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రిసోర్స్‌పర్సన్

విద్యాసంస్థలు బంద్ విజయవంతం

◆-ఆర్‌టిసి, విఆర్‌సి సెంటర్లలో రాస్తారోకో
◆-విద్యార్థి సంఘ నాయకులు అరెస్టు

ఎస్ఎఫ్ఐ నాయకుడిని బలవంతంగా లాక్కెళుతున్న పోలీసులు

ప్రజాశక్తి-నెల్లూరు
కేంద్ర ప్రభుత్వం విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రయివేటీకరణ ఆలోచన మానుకోవాలని, విభజన హామీలలో భాగంగా కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ స్థాపించాలని డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి ,యువజన సంఘాలు సంయుక్తంగా నిర్వహిం చిన విద్యాసంస్థల బంద్ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థి, యువజన సంఘాలు ఆర్‌టిసి బస్టాండ్ సమీపంలో రహదారిపై బైటాయించి రాస్తారోకో నిర్వహిం చారు. విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం చేస్తున్న ఆందోళనలు వెయ్యి రోజులు పూర్తి చేసుకున్న తరుణంలో ఈ నిరసన కార్యక్రమానికి మద్దతుగా విద్యార్థి యువజన సంఘాలు సంయుంగా రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థలు బంద్ చేపట్టాలని పిలుపు నిచ్చాయి. అందులో భాగంగా నగరంలోని విద్యాసంస్థల యాజమాన్యాలకు ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, డివైఎఫ్ఐ సంఘాలు నోటీసులు అందజేసి రాష్ట్ర వ్యాప్త బంద్‌కు సహకరించాలని విజ్ఞప్తి చేశాయి. కొన్ని ప్రయివేట్ పాఠశా లను, కళాశాల లను ఆయా సంస్థల యాజమాన్యాలు మూసి వేసి బంద్‌కు తమ సంఘీభావం తెలి యజేశాయి. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు యథాత థంగా విద్యార్థులకు తరగతులు నిర్వహిస్తుం డటంతో ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, డివైఎఫ్ఐ సంఘాల నాయకులు వెళ్లి విద్యార్థులను తరగతి గదుల నుంచి బయటకు పంపించి పాఠశాలలను, కళాశాలలను మూయించి వేశారు. అనంతరం భారీ ప్రదర్శనగా ఆర్‌టిసి బస్టాండ్, విఆర్‌సి సెంటర్లకు చేరు కొని రోడ్డుపై బైటాయించి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా పోలీసులకు, విద్యార్థి యువజన సంఘాల నాయకులకు మధ్య తోపులాటలు, వాగ్వాదాలు చోటు చేసుకున్నాయి. ఆ సమయం ఈ ప్రాంతంలో ఉద్రిక్తత నెల కొంది.చివరకు విద్యార్థి యువజన సంఘాల నాయకులను పోలీసులు అరెస్టు చేసి 1వ నగర పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా విద్యార్థి, యువజన సంఘాల నాయకులు మీడియాతో మాట్లాడుతూ కేంద్రంలో రెండవ సారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం ఒక పథకం ప్రకారం ప్రభుత్వ సంస్థలను ప్రయివేటీకరణ చేసే దిశగా ఆలోచన చేయడం, పయనించడం దుర్మార్గమన్నారు. ఎంతో మంది రాజకీయ నాయకుల పోరాట ఫలితంగా విశాఖ ఉక్కు సాధించుకున్నామన్నారు. లాభాల బాటలనో పయనిస్తు, ఎంతో మంది యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న పరిశ్రమను కేంద్ర ప్రభుత్వం పనికట్టుకొని మరీ ప్రయివేటీకరణ పేరుతో కార్పొరేట్ శక్తులకు అప్పగించాలని ప్రయత్నిం చడం దుర్మార్గమన్నారు. రాష్ట్ర విభజన అనంతరం కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ స్థాపించి నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తా మని హామీ ఇచ్చి నేటికి వాటిని అమలు చేయకపోవడం దారుణ మన్నారు. ఈ ప్రాంతంలో ఉక్కు పరిశ్రమ స్థాపనకు ప్రస్తుత ముఖ్య మంత్రి శంకుస్థాపన చేసినప్పటికి కేంద్రం నుంచి నిధులు విడుదల కాకపోవడంతో నిర్మాణ పనులు ప్రారంభానికి నోచుకోలే ద న్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పి శ్రీనివాసులు, జిల్లా అధ్యక్షుడు ఎం శ్రీ హర్ష జిల్లా కమిటీ సభ్యులు నరేంద్ర, సుకుమార్, సంతోష్ ,ఉదయ్, అజయ్, చరణ్ ,మనోజ్, డివైఎఫ్ఐ నాయకులు ఎం.వి.రమణ, నరసింహ, ఏఐ ఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నాయ కులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-నెల్లూరు
విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రయివేటీకరణ ఆపాలని అదేవిధంగా కడప జిల్లా ఉక్కు పరిశ్రమను వెంటనే నిర్మించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర వ్యాప్తంగా విద్య సంస్థల బంద్‌ను నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా ఎస్ఎఫ్ఐ నెల్లూరు నగర్ కమిటీ ఆధ్వర్యంలో నెల్లూరు నగర వ్యాప్తంగా ఉన్న ప్రయివేటు ,గవర్నమెంట్ కాలేజీలు, స్కూళ్ల బంద్ చేయడం జరిగింది. నెల్లూరు నగరంలోని పాఠశాలల, కళాశాల విద్యార్థులు అందరూ కూడా బంద్‌ను విజయవంతం చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నెల్లూరు నగర కార్యదర్శి వి.నరేంద్ర, డి చరణ్, పి.మనోజ్, కాశీఫ్, శివ, తదితరులు పాల్గొన్నారు..

ప్రజాశక్తి- కందుకూరు
విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కుఅనే నినాదంతో విద్యార్థి యువజన ప్రాణ త్యాగాలతో ఏర్పాటు అయినా విశాఖ ఉక్కు ప్రైవేటుపరం చేస్తుంటే చూస్తూ ఊరుకోమని మరల అంతటి మహత్తర ఉద్యమం చేస్తామని ఎస్ఎఫ్ఐ నాయకులు పేర్కొన్నారు. బుధవారం విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటీకరణ ఆపాలని అదేవిధంగా కడప జిల్లా ఉక్కు పరిశ్రమను వెంటనే నిర్మించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర వ్యాప్తంగా విద్య సంస్థల బందును విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలోనిర్వహించడం జరిగింది.కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కందుకూరు పట్టణ కార్యదర్శి ఎం. శ్రీహర్ష, నాయకులు జీవన్, మురళి, బన్నీ, మధు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉలవపాడులో
విశాఖ ఉక్కు ప్రయివేటీకరణ ఆపాలని, కడపలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మించాలని, రామాయపట్నంలో స్థానిక యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి యువజన సంఘాలు తలపెట్టిన విద్యాసంస్థల బంద్ ఉలవపాడు లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జరిగింది.కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సిహెచ్. చందు,డి.ఆకాష్, కె.దేవ,డి. మహేష్, సిహెచ్.సుమంత్ తది తరులు పాల్గొన్నారు.

దళిత రైతుల అభ్యున్నతి కోసం కృషి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు: దళిత రైతుల అభ్యున్నతి కోసం ప్రభుత్వం ప్రత్యేక కషి చేస్తోందని కషి విజ్ఞాన కేంద్రం, సమన్వయ కర్త డాక్టర్ జిఎల్. శివ జ్యోతి పేర్కొన్నారు. గురువారం మండలంలోని కోడూరు గ్రామంలో హరిజన ఉప ప్రణాళిక పథకంలో భాగంగా రైతులకు మొనగ మొక్కల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ శివజ్యోతి మాట్లాడుతూ హరిజన ఉప ప్రణాళిక పథకంలో భాగంగా హరిజన రైతులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మిద్దెల మీద, పెరట్లలో తోటలు వేసుకోవాలని సూచిం చారు. ఇందుకూరు పేట సహాయ వ్యవసాయ అధికారి రాజకుమార్ మాట్లాడుతూ హరిజన ఉప ప్రణాళిక పథకంపై హరిజన రైతులు అవగాహన కలిగివుండాలని తెలిపారు. కార్యక్రమంలో దళిత రైతులు, వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

టపాకాయల విక్రయాల్లో భద్రత పాటించాలి

ప్రజాశక్తి-కందుకూరు: బాణసంచా తయారీదారులు, విక్రయదారులు సురక్షితమైన వాతావరణంలో పండుగ జరుపుకునేందుకు అన్ని ప్రామాణిక భద్రతా చర్యలను పటిష్టంగా పాటించాలని అగ్ని మాపక శాఖ కేంద్ర కార్యాలయ అధికారి బి. వెంకటేశ్వర్లు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుకాణా లకు అనుమతులను పొందాలని తెలియ జేశారు. అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు చేపడతామని స్పష్టం చేశారు. దుకాణానికి దుకాణానికి పది మీటర్ల దూరం ఉండాలని ఆయన పేర్కొన్నారు. చిన్నారులు టపాసులను కాల్చే సమ యంలో పెద్దలు పర్యవేక్షణలో జరగాలని సూచిం చారు. ముఖ్యంగా దీపావళి బాణాసంచా తయారీ కేంద్రాల్లో వద్దులు, మహిళలు, బాలలతో పనిచేయించ కూడదని శిక్షణ పొందిన కార్మికులను మాత్రమే నియమించుకోవాలని తెలిపారు. ఎటువంటి అగ్ని ప్రమాదాలు జరగకుండా అన్ని జాగ్రత్తలు ఖచ్చితంగా పాటించాలని ఆదేశిస్తూ, ఇసుక, నీరు, అగ్నిమాపక పరికరాలు విధిగా అందుబాటులో ఉంచాలని సూచించారు. తయారీ, విక్రయ కేంద్రాలలో నిర్దేశించిన పరిమాణంలో మాత్రమే బాణాసంచా నిల్వలు ఉండాలని, అక్రమ తయారీకి, నిల్వలకు పాల్పడే వారిపై క్రిమినల్ చర్యలు తప్పవని హెచ్చరించారు.

తాటిపర్తి రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలి

ప్రజాశక్తి-నెల్లూరు
రూరల్ మండల పరిధిలోని నెల్లూరు తాటిపర్తి రోడ్డుకు ప్రభుత్వం తక్షణమే మరమ్మత్తులు నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సిపిఎం రూరల్ మండల కమిటీ జిల్లా అధికార యంత్రాంగానికి విజ్ఞప్తి చేసింది. బుధవారం మండలంలోని ములుమూడి గ్రామం వద్ద సిపిఎం నెల్లూరు రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో రోడ్డుపై పడిన గుంటలలో నారువేత వేసి, ఈత కొట్టి వినూత్న రీతిలో నిరసనను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం రూరల్ మండల కార్యదర్శి ఆలూరు తిరుపాలు , మండల కమిటీ సభ్యులు పూడిపర్తి జనార్దన్‌లు మాట్లాడుతూ ప్రతి నిత్యం ఈ మార్గంలో రూరల్ నియోజకవర్గ ప్రజలు, సర్వేపల్లి నియోజకవర్గ ప్రజలు వాహనాల్లో ప్రయాణాలు చేస్తుంటారన్నారు. ఈ రహదారి నుంచి భారీ వాహనాలు ప్రయాణం చేయడం ద్వారా ధ్వంసం అయిపోయి గుంతలమయం అయిపోయిందన్నారు. ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినా ఫలితం కనిపించడం లేదన్నారు. గడిచిన ఆరు సంవత్సరాలుగా తాటిపర్తి రోడ్డు మరమ్మతులకు నోచుకోక విపరీతంగా ధ్వంసమైపోతున్న పాలకులు అధికారులు పట్టించుకోవడంలేదన్నారు. దీంతో ఆటోలు ద్విచక్ర వాహనాలు తీవ్రంగా దెబ్బతి నడమే కాకుండా ఈ రహదారి పలు ప్రమాదాలకు నిలయంగా మారిపోయిందన్నారు. గ్రామాలలో ఎవరైనా అనారోగ్యానికి గురైన వారిని ఈ రహదారి మీదుగా వైద్యశాలకు తీసుకెళ్లే లోపు మరణిస్తు న్నారన్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు స్పందించి పూర్తిగా ధ్వంసమై పోయిన నెల్లూరు తాటిపర్తి రోడ్డుకు వెంటనే మరమ్మతులు చేయించి ప్రజలు ప్రయాణించేందుకు మెరుగైన సౌకర్యం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో రూరల్ మండల కమిటీ సభ్యులు పల్లవరపు సుబ్రహ్మణ్యం, శ్రీపతి వెంకయ్య, పర్చూరు ప్రభాకర్, అట్లా అనిల్, ఎస్‌కె అమీర్ బాషా, బద్దిపూడి వెంకటసుబ్బయ్య, గుంటి నాగరాజు, ఎస్కే అబ్దుల్లా, పాదర్తి. మస్తాన్ , పాదర్తి మస్తానయ్య, అట్లా అంజయ్య, సండి రాకేష్, మానికల లక్ష్మమ్మ, చలంచర్ల శాంతి, చలంచర్ల బంగారమ్మ, తిరువీధి సుగుణమ్మ, తుపాకుల రోజా పాల్గొన్నారు.

నినాదాలు చేస్తున్న గ్రామస్తులు, నాయకులు

ఉన్నత సమాజాన్ని నిర్మించేందుకు కృషి

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ: క్రమశిక్షణతో కూడిన ఉన్నత సమాజాన్ని నిర్మించేందుకు, క్రమమైన విధానంలో ప్రజలంతా జీవనం సాగించేందుకు పట్టణ ప్రణాళికా విభాగం ఉపయుక్తంగా సేవలు అందిస్తోందని నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ తెలిపారు. ప్రపంచ పట్టణ ప్రణాళికా దినోత్సవం సందర్భంగా స్థానిక కస్తూర్బా కళాక్షేత్రంలో టౌన్ ప్లానింగ్ అన్ని విభాగాలతో సమావేశాన్ని బుధవారం ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో పట్టణ ప్రణాళికా విభాగం అందిస్తున్న వివిధ రకాల సేవలను ప్రజలంతా సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. ఇటీవల నెల్లూరు నగర పాలక సంస్థ నుంచి ఉద్యోగ విరమణ చేసిన టౌన్ ప్లానింగ్ అధికారి గుణ శేఖర్‌ను ఘనంగా సన్మానించారు. అనంతరం నగర పాలక సంస్థ మేయర్ స్రవంతి తో కలిసి టౌన్ ప్లానింగ్ అధికారులు స్థానిక డి.కె.బాలికల కళాశాల రోడ్డు వెంబడి మొక్కలను నాటారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ శర్మద, దేవి కుమారి, వెంకట రమణ, ప్రదీప్ కుమార్, సివిల్ ఇంజినీర్లు పాల్గొన్నారు.

మొక్కలు నాటుతున్న దృశ్యం

టిడిపి ఇంటింటా ప్రచారం

ప్రజాశక్తి-కందుకూరు: పట్టణంలో బాబుష్యూరిటీ- భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు బుధవారం నిర్వహించారు. 14వ వార్డు... కోటు అరుగు ప్రాంతంలో ఇంటింటికి తిరుగుతూ పార్టీ మినీ మేనిఫెస్టోను నాగేశ్వరరావు, పార్టీ నేతలు ప్రజలకి వివరించారు. ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలి అని వైసిపి నేతలు అంటున్నారు. ఈ సైకో జగన్ మాకొద్దు బాబోయ్ అని రాష్ట్ర ప్రజలు రోడ్లపైకి వచ్చి గొంతెత్తుతున్నారు. రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసినందుకా ? ప్రజల సొమ్మును దోచుకుంటున్నందుకా? రాజధాని లేని రాష్ట్రంగా మార్చినందుకా ? ఎందుకు జగనే కావాలి అన్నదానిపై వైసీపీ నేతలు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. వెనుకబడిన వర్గాలను వేధించి, వారిపై కేసులు పెట్టి ఇప్పుడు వారిని ఉద్ధరిస్తామంటూ సామాజిక బస్సుయాత్రలు చేస్తుండడం వింతగా ఉంది. ఇలాంటి యాత్రలు ఎన్ని చేసినా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు.కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకు రాలు కుసుమకుమారి, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, వార్డు అధ్యక్షుడు గుమ్మడి బ్రహ్మయ్య, వార్డు నాయకులు పిడికిటి రఘునాధరావు, కాకుమాని మాల్యాద్రి, గుమ్మడి శివకష్ణ మల్లెబోయిన మోహన్ రావు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

ప్రచారం చేస్తున్న ఇంటూరి నాగేశ్వరరావు

ప్రజాశక్తి-కలువాయి
మండలంలోని పెన్న బద్వేలు లో వెంకటగిరి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకష్ణ బాబు ష్యూరిటీ..భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టి ప్రారంభించారు.ఈ సందర్భంగా కురుగొండ్ల ను గ్రామస్తులు శాలువాలు, పూల మాలల తో ఘనంగా సత్కరించారు. చంద్రబాబు పాలన వస్తే ప్రతి ఇంటికి అందె సంక్షేమ ఫలాల కర పత్రాలను ఆయన గ్రామస్తులకు అందజేశారు.కార్యక్రమం లో పరిశీలకులు జన్ని రమణయ్య, మండలం టీడీపీ అధ్యక్షులు వెంకటేశ్వర్లు నాయుడు, నాయకులు జగదల్ నాయుడు, బాబు నాయుడు, మల్లికార్జున నాయుడు, కిషోర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సొంతింటి కల నెరవేర్చిన సిఎం

ప్రజాశక్తి-నెల్లూరు
ప్రతి నిరుపేద సొంత ఇంటి కలకు సార్థకత చేకూర్చిన మహోన్నత నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని మేయర్ స్రవంతి జయవర్ధన్ అన్నారు. బుధవారం అల్లీపురం టిడ్కో గహ సముదాయాన్ని నగర మేయర్ స్రవంతి జయవర్ధన్ సందర్శించి మౌలిక సదుపాయాల ఏర్పాటు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ ప్రతి పేదవాడి కల సొంతఇల్లు, ఆ కల నెరవేర్చడమే ధ్యేయంగా మన రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ఇప్పటికే చాలా ప్రాంతాలలో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించి పేదలకు అందజేశారన్నారు. కరోనా ప్రభావంతో పనులు ఆగినా, సాధారణ పరిస్థితులు నెలకొన్న వెంటనే పనులు ప్రారంభించి ఈ రాష్ట్రం లోనే అతిపెద్ద టిడ్కో గహ సముదాయం అయిన అల్లీపురంలో 11248 ఇళ్లను ఒక నెల రోజులలోపు పూర్తి చేసి పేద వారికి అందించే ఒక మహత్తర కార్యక్రమానికి అల్లీపురం వేదిక కాబోతోందన్నారు. ఇళ్లను పేదలకు అందించాలన్న ఒక దఢ సంకల్పంతో మన ముఖ్యమంత్రి ముందుకు సాగుతున్నారు. అటువంటి నాయకుడికి మనం అండగా ఉండాలని కోరుతున్నాను, త్వరలోని ఈ ఇళ్లను పార్లమెంటు సభ్యులు, రూరల్ ఇంచార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర ముఖ్యమంత్రి పేదలకు అందించడం జరుగుతుందని తెలిపారు. మేయర్ వెంట స్థానిక నాయకులు, అధికారులు ఉన్నారు.


మాట్లాడుతున్న మేయర్

నేడు ఎపికి జగనే ఎందుకు కావాలి..

ప్రజాశక్తి-వలేటివారిపాలెం.
ఆంధ్రప్రదేశ్‌కి జగన్ ఎందుకు ముఖ్యమంత్రి కావాలంటే అనే కార్యక్రమం ఎంఎల్‌ఎ మానుగుంట మహీధర్ రెడ్డి సూచనల మేరకు 09-11-23 గురువారం సాయంత్రం 3 గంటలకు వలేటివారి పాలెం సచివాలయంలో జరుగునని వైసిపి నాయకులు వీరాస్వామి పేర్కొన్నారు. ఎంపీపీ, జెడ్‌పిటిసి, మండల జీసీఎస్ కన్వీనర్‌లు, సర్పంచ్ లు, అందరు హాజరై ఈ కార్యక్రమాని విజయ వంతం చేయాలని కోరారు.

టిడిపిలోకి పలువురు చేరిక

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్: నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 35వ డివిజన్‌కు చెందిన గిరీష్ కుమార్ యాదవ్, వారి మిత్రబందం నేడు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి పార్టీ కండువాకప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ఈ కష్టకాలంలో ఎంతోమంది ముందుకు విచ్చేసి తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారు. ఈ కష్టకాలంలో తెలుగుదేశం పార్టీకి, చంద్ర బాబునాయుడుకు తనకు అండగా ఉన్న ప్రతి ఒక్కరికీ భవిష్యత్తులో అండగా ఉంటామన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని ప్రజలందరికి మనవి చేస్తున్నా వచ్చే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి, నారా చంద్రబాబు నాయుడు ను రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌ఛార్జ్ మన్నెం పెంచల నాయుడు, టీడీపీ నాయకులు తాటి వెంకటేశ్వర రావు, సి.హెచ్. లక్ష్మి రెడ్డి, వి.వెంకటరమణ, మల్లి కుమార్, బిల్లుపాటి రవి, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

చిన్నపాటి వర్షానికే.. రోడ్లపై వర్షపు నీరు

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్: నెల్లూరు నగరంలో చిన్నపాటి వర్షం కురిస్తే ఎక్కడ నీళ్లు అక్కడ నిలబడి పోతున్నాయని, దీని గురించి పట్టించుకునే పరిస్థితి లేదని జనసేన జిల్లా అధ్యక్షుడు చెన్నారెడ్డి మన క్రాంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం నగరంలోని మూలపేట అలంకార్ సెంటర్ 39, 40వ డివిజన్ ప్రాంతాల్లో జనం కోసం జనసేన కార్యక్రమాన్ని నిర్వహించారు. జనం కోసం జనసేన 275 వ రోజు గడప గడపకు వెళ్లి జనసేన కరపత్రాలను అందజేసి స్థానిక ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. త్వరలో జనసేన తెలుగు దేశం ఉమ్మడి కరపత్రం తో ప్రజలోకి వెళుతాం. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వైసీపీ ప్రభుత్వాన్ని ప్రజలు అసహ్యించుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొట్టే వెంకటేశ్వర్లు, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ సుందర్ రామిరెడ్డి, జిల్లా కార్యదర్శి షేక్ ఆలియా, రాధమ్మ, కంతర్, కరీం పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

అంగన్‌వాడీ ఆయా అంజమ్మ మృతి

ప్రజాశక్తి-గుడూరు: గుడ్లూరు లోని శారద అంగన్‌వాడీ కేంద్రంలో ఆయాగా పనిచేస్తున్న అంజమ్మ (54) అనారోగ్యం కారణంగా బుధవారం మతి చెందింది. 1985లో అంగన్వాడి కేంద్రం ఆయాగా ఎంపిక కావడంతో అప్పటినుంచి ఉద్యోగ బాధ్యతలు నిర్వహించింది. వారం రోజులు క్రితం అనారోగ్యం కారణంగా నెల్లూరు లోని నారాయణ వైద్యశాలలో చేరింది. అనంతరం మెరుగైన వైద్యం కోసం చెన్నై వైద్యశాలలో చేరి చికిత్స పొందుతూ మతి చెందింది. స్థానిక అంగన్వాడీ కార్యకర్తలు ఆమె భౌతికాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా సేవలు ఎవరు మర్చిపోలేము అని కొనియాడారు. ఆమె మతి చెందడం పై స్థానిక సిఐటియు నాయకులు కె.వెంకయ్య, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు విచారం వ్యక్తం చేశారు.

నేటి నుంచి ఎపికి జగనే ఎందుకు కావాలి..

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్: నేటి నుండి రాష్ట్రవ్యాప్తంగా ఏపీకి జగన్ ఎందుకు కావాలంటే అనే వినూత్న కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి తెలిపారు. బుధవారం మాగుంట లేఔట్ లోని వైఎస్‌ఆర్సిపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు పార్టీ జిల్లా అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, తిరుపతి ఎంపీ గురుమూర్తి, ఎమ్మెల్యే ప్రతాపరెడ్డి, ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి, మేయర్ స్రవంతి, నిరంజన్ బాబిరెడ్డి, చిరంజీవి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డివైఎఫ్ఐ జెండావిష్కరణ

ప్రజాశక్తి-నెల్లూరు: భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య 43వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని 38వ డివిజన్ పరిధి టెక్కెమిట్ట ప్రాంతంలోని అమరవీరుల భవన్ ప్రాంతంలో డివైఎఫ్ఐ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. బుధవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జెండాను కావలి ఏడుకొండలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివైఎఫ్ఐ ఆశయాలను 38వ డివిజన్ కార్యదర్శి ఈశ్వరయ్య కార్యకర్తలకు వివరించారు. అనంతరం కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి రఘురామయ్య కార్యకర్తలకు సందేశం ఇచ్చారు. కార్యక్రమంలో కె. వెంకటే శ్వరలు, పి.వెంకటేశ్వరలు, కె.రమణయ్య, డివైఎఫ్ఐ, కార్యకర్తలు పాల్గొన్నారు.

భూమి పూజ

ప్రజాశక్తి-కలువాయి: మండలంలోని. కుల్లూరు, వెంకటరెడ్డి పల్లి గ్రామాలలో జగనన్న గహ కల్ప భవన నిర్మాణ పనులకు జెసిఎస్ మండల కన్వీనర్ మాదాసు యజ్ఞ పవన్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఇళ్ల నిర్మాణ పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా ఆయన మీడియా తో మాట్లాడుతూ రాష్ట్రంలోని పేద ప్రజలకు సొంత ఇల్లు ఉండాలనే లక్ష్యంతో జగనన్న ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని తెలిపారు. కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ మహేష్, సిబ్బంది చెంచుకష్ణ, పంచాయతీ సెక్రటరీ రమేష్, సర్పంచ్ అంకయ్య, పంచాయతీ సిబ్బంది, నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ప్రజల వద్దకే సంక్షేమం

ప్రజాశక్తి-కందుకూరు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అందుకున్న ప్రతి లబ్ధిదారున్నీ కలిసి ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం కందుకూరు అర్బన్ స్థానిక బూడిద పాలెం సచివాలయం పరిధిలో ప్రారంభం అవుతుంది. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందించిన సంక్షేమం ప్రతి గడపకు వెళ్ళి వివరించనునామని వైసిపి నాయకులు చెప్పారు. ఈసందర్భంగా సచివాలయం పరిధిలో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న తీరు లబ్ధిదారుల వివరాలు తెలియజేసే డిసేప్లే ఇన్స్టాల్ చేయడం జరుగుతుంది. సాయంత్రం పార్టీ అధ్యక్షుడు సచివాలయం కన్వీనర్లు గహ సారథులు వాలంటీర్లు డోర్ టు డోర్ సందర్శించి అర్బన్ పరిధిలో శాసనసభ్యులు మానుగుంట మహిధరరెడ్డి నాయకత్వంలో జగనన్న సంక్షేమం వలన జరిగిన మేలును వివరించి చెప్పడం జరుగుతుంది. ఈకార్యక్రమం విజయవంతం చేయాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో జె సిఎస్ కో ఆర్డినేటర్ ముప్పవరపు కిషోర్, పట్టణ అధ్యక్షుడు షేక్ రఫీ, రాష్ట్ర యువజన కార్యదర్శి గణేషం గంగిరెడ్డి, బి.సి సెల్ జిల్లా అధ్యక్షులు జాజుల కోటేశ్వరరావు, షేక్ పకద్ధీన్ ఆలీ అహ్మద్, కార్యకర్తలులు పాల్గొనాలని

సమస్యలు పరిష్కరించడమే ధ్యేయం:కలెక్టర్

ప్రజాశక్తి-కందుకూరు
అర్జీదారులు సంతప్తి చెందేలా క్షేత్రస్థాయిలో సమస్యలను పరిష్కరించడమే ధ్యేయంగా మండల స్థాయిలో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ ఎం. హరి నారాయణన్ పేర్కొన్నారు. కందుకూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో బుధవారం కలెక్టర్ హరి నారాయణన్, జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్, సబ్ కలెక్టర్ శోభిక జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహించి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజల నుంచి అందిన అర్జీలను నిర్ణీతకాలవ్యవధిలో పరిష్కరించాలని అధికారులను ఆదేశాలిచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మే 9 నుంచి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. అందులో భాగంగానే గ్రామస్థాయిలో ప్రజల సమస్యలు పరిష్కరించాలనే లక్ష్యంతో మండల కేంద్రాల్లో ముందుగానే షెడ్యూలు ప్రకటించి ప్రతి బుధ, శుక్రవారాలు జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జిల్లా కేంద్రానికి రాలేని గ్రామాల ప్రజల సమస్యలు తెలుసుకుని అక్కడికక్కడే పరిష్కరించడం, సంతప్తికర స్థాయిలో పరిష్కరించేందుకు మండల కేంద్రాల్లో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సమస్యలపై 120 అర్జీలను ప్రజలు అందజేశారని, నిర్ణీత గడువులోగా ఈ అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు చేపడతామన్నారు. కార్యక్రమంలో జెడ్‌పి సిఇఒ చిరంజీవి, పిడి డిఆర్‌డిఎ పిడి సాంబశివా రెడ్డి, జిల్లా రిజిస్ట్రార్ బాలాంజనేయులు, జిల్లా సర్వే అధికారి హనుమాన్ ప్రసాద్, డ్వామా పిడివెంకట్రావు, నుడా టి బాపు రెడ్డి, డిఇఒ గంగా భవాని, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సుధాకర రాజు, డీటీసీ చందర్, పిడి హౌసింగ్ నాగరాజు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ హరినారాయణన్

'సోమిరెడ్డి నోరు తెరిస్తే అబద్ధాలే'

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు
మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి నోరు తెరిస్తే అ న్నీ అబద్ధాలే అని వైసీపీ జిల్లా అధి కార ప్రతినిధి తలమంచి సురేంద్ర బాబు విమర్శించారు. ఇటీవల వ్యవసాయ శాఖ మంత్రి కా కాణి గోవర్ధన్ రెడ్డిపై మాజీ మంత్రి సోమిరెడ్డి చం ద్రమోహన్ రెడ్డి చేసిన విమర్శలపై సురేంద్ర బా బు, ఘాటుగా స్పందించారు. గురువారం మండలంలోని కోవెరపాలెంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సురేంద్ర బాబు, వైసీపీ కన్వీనర్ ఉప్పల శంకరయ్య గౌడ్, రైతులు సో మిరెడ్డి విమర్శలను తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి గోవర్ధన్ రెడ్డి రైతుల సమస్యల గురించి పట్టించు కోడని సోమి రెడ్డి చేసిన విమర్శలు సత్య దూర మన్నారు. మంత్రి గోవర్ధన్ రెడ్డి షెడ్యూల్ పరిశీలిస్తే రైతులను కలువని రోజు ఉండదని, ఈ విషయాన్ని సోమిరెడ్డి తెలుసుకోవాలని సూచించారు. వైసీపీ నాలుగు సంవత్స రాల పరిపాలనలో రైతుల కోసం ఏమి చేసింది ? టీడీపీ తొమ్మిదేళ్ల పాలనలో ఏమి చేశారు ? చర్చకు సిద్ధమా అనిసవాలు విసిరారు.చెప్పిన దానికి కంటే మిన్నగా మేనిఫెస్టోలో రైతులకు ఇచ్చిన ప్రతి హామీని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నిలబెట్టుకుందన్నారు. రైతు ల సంక్షేమం కోసం అహర్ని శలు శ్రమించే మంత్రి గోవర్ధన్ రెడ్డిపై విమర్శలు చేయడం మానుకోవాలని, లేకపోతే తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. సమావేశంలో వైసీపీ నాయకు లు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, రైతులు పా ల్గొన్నారు.

శనగ విత్తనాలు పంపిణీ

ప్రజాశక్తి-వలేటివారిపాలెం
మండలంలోని నేకునంపురం గ్రామంలో రైతులకు రబీ సీజన్లో శనగ విత్తనాలను 40శాతం రాయితీతో వ్యవసాయ అధికారి ఎం. హేమంత్ భరత్ కుమార్ రైతులకు పంపిణీ చేశారు. మండలంలో మొత్తం శనగ కెఎకె2 రకం 1568 క్వింటాల్ జెజి11 రకం 12.40క్వింటాల్ రైతులు బయోమెట్రిక్ విధానంలో నమోదు చేయడం జరిగింది. ఇప్పటి వరకు మండలంలో 1580 క్వింటాల్ రైతు భరోసా కేంద్రాలలో సరఫరా చేశామని తెలిపారు. విత్తనాలు రైతు భరోసా కేంద్రంలో మొలక శాతం కట్టి తర్వాత రిజిస్ట్రేషన్ చేయించుకొని నగదు చెల్లించిన రైతులకి పంపిణీ చేయబడుతుందని తెలిపారు.

వైసిపి అరాచక పాలనకు శాశ్వత విముక్తి

ప్రజాశక్తి నెల్లూరు సిటీ : వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రజలు మనశ్శాంతిగా జీవించలేకపోతున్నారని 2024 ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వానికి శాశ్వత విముక్తి కలిగించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని మాజీ మంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నారు. నెల్లూరు నగరం 44వ డివిజన్ లో బాబు షురిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి తో కలిసి ఆయన పర్యటించారు..ఈ సందర్భంగా వారు డివిజన్ లో పర్యటిస్తూ.. టీడీపీ మేనిఫెస్టో కర పత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు షేక్ కరిముల్లా,జిల్లా మైనారిటీ అధ్యక్షుడు మోహిద్దీన్, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాళ్ళపాక అనురాధ, మాజీ కార్పొరేటర్ పిట్టి సత్య నాగేశ్వరరావు,డివిజన్ ఇంచార్జ్ హరి కష్ణ, ఏడుకొండలు, మహేందర్ రెడ్డి, షేక్ జహీర్,కువ్వరపు బాలాజీ, మీదురి ప్రశాంత్,బ్రహ్మం గుప్త.. తదితరులు పాల్గొన్నారు.

పాతస్టాంపు అమ్మకాలు ఆపడం అన్యాయం

ప్రజాశక్తి-కావలి : ప్రభుత్వం ప్రవేశపెట్టి ఉన్న "ఈ-స్టాంపు" విధానం కారణంగా పాత స్టాంపుల అమ్మకాలను నిలిపివేయడం అత్యంత దారుణమైన విషయమని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి అన్నారు. బుధవారం కావలి ఆర్‌డిఒ కార్యాలయం ఎదుట దళిత సంఘర్షణ సమితి ఆధ్వర్యంలో నిరసన తెలిపి ఆర్‌డిఒకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి మాట్లాడుతూ పాత స్టాంపులు ఎంతో దృఢమైనవి, మన్నికైనవి సుమారు 100 సంవత్సరాలకుపైగా ఉండగలిగే స్టాంపులను అమ్మకుండా, దానిపై బతికే 25మంది స్టాంపు వెండర్లకు స్టాంపులు లేకుండా చేయడం, ఆ 25మంది కుటుంబసభ్యులను రోడ్డున పడవేయడం అన్యాయమని తెలిపారు. కార్యక్రమంలో ముసలి సీనయ్య, పైడి విజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు అవగాహన

ప్రజాశక్తి-కావలి : కావలి సమ్మర్ స్టోరేజీ ట్యాంక్ వద్ద బుధవారం పట్టణ "మెప్మా" పొదుపు మహిళలకు మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో "వాటర్ ఫర్ విమెన్ - విమెన్ ఫర్ వాటర్" కార్యక్రమంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నీరు ఎక్కడ నుండి సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌లోకి వస్తుంది.. వచ్చిన నీరు ఎలా శుభ్రం చేయబడుతోంది.. శుభ్రం చేయబడిన నీరు ప్రతిఒక్క ఇంటికి పంపింగ్ ద్వారా ఎలా చేరుతోంది.. వంటి విషయాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో 150మంది పొదుపు మహిళలు, నీటి మిషన్ మేనేజర్ భారతి, మెప్మా సి.ఒ.లు కొండయ్య, కె.అరుణకుమారి, ఝాన్సీలక్ష్మి, ఐ.సునీత, మున్సిపల్ ఎఇ పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయులకు అవగాహన

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : కాంప్లెక్స్ పరిధిలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో చదివే విద్యార్థుల్లో విద్యాభ్యాసంపై పటిష్టతను పెంచేందుకు కాంప్లెక్స్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు శిక్షణ ఇస్తున్నామని ఎంఇఒ తెలిపారు. బుధవారం ఆత్మకూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆత్మకూరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని కాంప్లెక్స్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు విద్యా వ్యవస్థను పటిష్ట పరిచేందుకు చేయాల్సిన కార్యచరణపై ఆత్మకూరు ఎంఇఒ నజీర్ భాషా ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రవీణ్ ప్రకాష్ మాట్లాడిన పలుఅంశాలను ప్రధానోపాధ్యాయులకు డిస్‌ప్లే ద్వారా చూపించారు. ఎంఇఒ-2 చలపతి, పలు మండలాల ఎంఇఒలు, కాంప్లెక్స్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎంఐఎస్ కోఆర్డినేటర్ గౌస్ అహ్మద్ పాల్గొన్నారు.

జెడ్‌పి నిధులతో బోరు ఏర్పాటు

ప్రజాశక్తి-ఉదయగిరి : యాదవ వీధి తాగునీటి అవసరాల కోసం జిల్లా పరిషత్ నిధులతో నూతన బోరు ఏర్పాటు చేశారు. గురువారం స్థానిక యాదవ వీధిలో జెడ్‌పిటిసి సభ్యురాలు పూజలు చేసి నూతన బోరును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నీటి కోసం వీధి ప్రజలు ఎంతో ఇబ్బంది పడే క్రమంలో జెడ్‌పిటిసి మోడి రామాంజనేయులు చొరవ చూపి బోరు మంజూరు చేయించారన్నారు. కార్యక్రమంలో బిజెపి బిసి ఎంపిటిసి పెద్ద మస్తాన్ ఎన్సాన్, 13వ వార్డు మెంబర్ ఉప్పుటూరు శ్రీనివాసులు, వక్ఫ్ బోర్డు మెంబర్ గాదెపల్లి ఎన్సాన్, ఎంపి టియాజ్, కన్నెబోతుల పెంచలయ్య, షేక్ లాడెన్, షేక్ సుభాని, కంచుపాటి సురేష్, అశోక్ పాల్గొన్నారు.

క్రీడా మైదానాలు పరిశీలన

ప్రజాశక్తి కొవూరు : మండలంలో డిసెంబర్‌లో జరిగే ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలకు సంబంధించి అనువైన క్రీడా మైదానాలను బుధవారం పరిశ్రమల శాఖ జిఎం కెవి సుధాకర్, ఎంపిడిఒ శ్రీహరితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్‌లో జరిగే ఈ క్రీడా పోటీలకు సంబంధించి క్రికెట్, వాలీబాల్, షటిల్, ఖోఖో, కబడ్డీ పోటీలకు సంబంధించి మండలంలో అనువైన క్రీడా మైదానాలను పరిశీలించామన్నారు. కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ దేవిక, గీతాచౌదరి ఉన్నారు.

దుకాణదారులకు సిఐ సూచనలు

ప్రజాశక్తి-కొవూరు : దీపావళి పర్వదిన సందర్భంగా దుకాణాలు ఏర్పాటు చేసే కొవూరు, ఇందుకూరుపేట మండలాలకు సంబంధించిన వ్యాపారస్తులు దానికి సంబంధించిన ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని కొవూరు సిఐ వి.వెంకటేశ్వరరావు అన్నారు. కొవూరులోని సర్కిల్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన నియమ నిబంధనలకు లోబడి షాపులను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ బాణాసంచా వ్యాపారాలను తప్పనిసరిగా ప్రభుత్వం ద్వారా లైసెన్సు పొంది ఉండాలన్నారు. కార్యక్రమంలో కోవూరు ఎస్ఐ రంగనాథ్ గౌడ్, ఇందుకూరుపేట ఎస్ఐ రవీంద్రబాబు, తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు ఆధార్ తప్పనిసరి

ప్రజాశక్తి-జలదంకి : విద్యార్థులకు ఆధార్ కార్డు తప్పనిసరిగా ఉండాలని ఎంపిడిఒ శ్రీధర్ బాబు పేర్కొన్నారు. స్థానిక ఎంఇఒ కార్యాలయంలో బుధవారం ఆధార్ కార్డు లేని విద్యార్థులకు ఆధార్ కార్డు తీసే ప్రక్రియను ఆయన ప్రారంభించారు. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఆధార్ తప్పనిసరిగా ఉండాలని ఆయన తెలిపారు. ఆధార్ కార్డు ఉంటేనే ప్రభుత్వ రాయితీలు వర్తిస్తాయని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు తమ పాఠశాలలో చదివే విద్యార్థులను తమవెంట తీసుకొని స్థానిక ఎంఇఒ, విద్యా వనరుల కేంద్రం వద్దకు వచ్చి వారికి ఆధార్ కార్డులను తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఇఒలు శ్రీధర్, నాగేశ్వరరావు, సిఆర్‌పిలు డి.కొండయ్య, పి.రవిచంద్ర, ఎ మాధవ, శ్యామల, శ్రీను, కంప్యూటర్ ఆపరేటర్ రమేష్, డిఇ, మెసెంజర్ కాంతారావు, తదితరులు పాల్గొన్నారు.

'ఆంధ్రాకు ఎందుకు జగనే కావాలి' జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎపికి మరోసారి సిఎం కావాలని నిర్వహిస్తున్న ఎందుకు ఆంధ్రకు జగనే కావాలి కార్యక్రమాన్ని ప్రజలు, కార్యకర్తలు, నాయకులు జయప్రదం చేయాలని ఆత్మకూరు వైసిపి నాయకులు పేర్కొన్నారు. పట్టణంలోని ఎంఎల్ఏ మేకపాటి విక్రమ్‌రెడ్డి కార్యాలయంలో ఆయన సూచన మేరకు బుధవారం పట్టణ అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్ రెడ్డి, జెసిఎస్ కన్వీనర్ డాక్టర్ సిహెచ్ ఆదిశేషయ్య ఆధ్వర్యంలో నాయకులతో సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ 4 సంవత్సరాల వ్యవధిలో వందలాది సంక్షేమ పథకాలను, కోట్లాదిమంది లబ్ధిదారులకు అందజేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి దేశంలోనే ఆదర్శంగా నిలిచారన్నారు. మున్సిపల్ ఛైర్మన్ జి వెంకట రమణమ్మ, వైస్ ఛైర్మన్ డాక్టర్ కె శ్రవణ్‌కుమార్, డాక్టర్ ప్రణీత్, కొండా వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ మహబూబ్ బాషా, నోటి వినయ్ కుమార్ రెడ్డి, ఆవుల తిరుపతి, రాధాకృష్ణ, అబ్దుల్ పాల్గొన్నారు.

ఆక్రమణ భూములు పరిశీలన

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు పట్టణంలోని నెల్లూరు - ముంబయి రహదారి ప్రాంగణంలో ఉన్న టిడ్కో గృహాల, చేనేత వెనుక భాగాన ఉన్న వాగు పోరంబోకు భూములు ఆక్రమణకు గురయ్యాయని ఇటీవల పత్రికలలో కథనాలు రావడం, పలువురు ఫిర్యాదులు చేయడంతో బుధవారం ఆర్‌డిఒ కె.మధులత, తహశీల్దార్ జగదీష్ ఆక్రమణలకు గురైన ప్రాంతాన్ని పరిశీలించారు. విఆర్‌ఒ విజయలక్ష్మి రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతిగడపకూ సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్, (చేజర్ల) : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతి గడపకు సంక్షేమ పథకాలను అందజేశారని, అన్ని కుటుంబాలను ఆర్థికంగా ఆదుకుంటూ వారిని అభివృద్ధిలోకి తీసుకొస్తున్నారని చేజర్ల ఎంపిపి తూమాటి విజయభాస్కర్ రెడ్డి అన్నారు. బుధవారం తూర్పుపల్లి సచివాలయ పరిధిలోని తూర్పుపల్లి, రెడ్డిపాలెం, పెళ్లేరు గ్రామాల్లో ఆత్మకూరు ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి ఆదేశాల మేరకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలు వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాసంక్షేమ పాలనలో రాష్ట్రంలో సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత జగన్ ప్రభుత్వానిదే అన్నారు. నవరత్నాల పథకాల పేరుతో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను అందించారన్నారు. కార్యక్రమంలో ఎంపిటిసి వంగపల్లి కృష్ణారెడ్డి, కొమ్మి సిద్ధులునాయుడు, తిరుపతినాయుడు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

విద్యాసంస్థలు బంద్ విజయవంతం

ప్రజాశక్తి-కావలి రూరల్

విశాఖ ఉక్కు పరిరక్షణ, కడప ఉక్కు నిర్మాణం కోసం రాష్ట్ర వ్యాప్తంగా వామపక్ష విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో బుధవారం తలపెట్టిన విద్యాసంస్థల బంద్ కావలి పట్టణంలో విజయవంతమైంది. కావలి పట్టణంలో ఉన్న కేజీ టు పీజీ వరకు ప్రయివేట్ విద్యాసంస్థలు ముందుగానే బంద్ డిక్లేర్డ్ చేయగా ప్రభుత్వ విద్యా సంస్థలను మాత్రం ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, ఎఐఎస్ఎఫ్, ఎఐవైఎఫ్, పిడిఎస్‌యు, విద్యార్థి యువజన సంఘాల నాయకులు వెళ్లి బంద్‌కు మద్దతు ఇవ్వాలని కోరగా అన్ని విద్య సంస్థలు బంద్‌కు సహకరించాయి. అనంతరం విద్యార్థులు ఉదయగిరి బ్రిడ్జి సెంటర్‌కు చేరుకొని అక్కడ నుండి ప్రదర్శనగా బయల్దేరి కోర్టు సెంటర్‌కు వెళ్లి అక్కడి నుండి తిరిగి ఆర్‌టిసి బస్టాండ్ మీదుగా ఉదయగిరి బ్రిడ్జి సెంటర్ వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, ఎఐఎస్ఎఫ్, పిడిఎస్‌యు, విద్యార్థి యువజన సంఘాల నాయకులు వై.ఉదయ్ కుమార్, డి సూర్య ప్రకాష్, సునీల్, సాయి దినేష్, పెంచలనరసింహం మాట్లాడుతూ విశాఖ ఉక్కు కర్మాగారం ఆంధ్ర ప్రజల హక్కు అని 32మంది విద్యార్థులు యువకుల ప్రాణత్యాగం, నాటి వామపక్ష పార్టీల ఎంఎల్ఎలు, ఎంపిలు, తమ పదవులకు రాజీనామా చేయడం వల్ల విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. కేంద్ర ప్రభుత్వం రూ.5వేల కోట్లతో నిర్మించిన ప్లాంట్‌కి 20వేల ఎకరాల భూములను 12 గ్రామాల ప్రజలు తక్కువ ధరకు ఇచ్చారని తెలిపారు. నేడు విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ మూడున్నర లక్షల కోట్ల రూపాయల విలువ కలిగి ఉందని, విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రయివేటీకరణ చేయాలని స్టీల్ ప్లాంట్ రూ.30వేల కోట్లకు అమ్మాలని, లేకపోతే స్టీల్ ప్లాంట్‌ను మూసివేస్తామని ప్రకటించారన్నారు. ప్రత్యక్షంగానూ పరోక్షంగానూ లక్ష మందికి ఉపాధి కల్పిస్తున్న ప్రభుత్వానికి వేలకోట్ల రూపాయలు పన్నులు కడుతున్న విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రయివేటుపరం చేయడం దుర్మార్గమన్నారు. కడపలో ఉక్కు పరిశ్రమ నిర్మిస్తామని శంకుస్థాపన చేసి నేటికీ పనులు ప్రారంభించలేదని తెలిపారు. కడపలో స్టీల్ ప్లాంట్ వస్తే వేలాది మందికి ఉపాధి కలుగుతుందన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ అయితే భవిష్యత్తులో యువకులకు ఉపాధి కోల్పోతారని ప్రజల ఆస్తి అయిన స్టీల్ ప్లాంట్‌ను కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రయివేట్‌కరణ చేసే ఆలోచనను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రాకేష్, అభి, వర్షత్, సాయి, అభిరామ్, లోకేష్, రానా, ఎఐవైఎఫ్ నాయకులు భాను ప్రకాష్, హర్ష, సుమంత్, పీటర్, వంశీ, డివైఎఫ్ఐ నాయకులు వై.కృష్ణమోహన్, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అనంతసాగరం : విశాఖ ఉక్కును ప్రయివేటీకరణ ఆపాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్ పిలుపులో భాగంగా బుధవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రభుత్వ, ప్రయివేటు విద్యాసంస్థల బంద్ విజయవంతంగా నిర్వహించారు. నాయకులు స్కూల్స్, కాలేజీలకు వెళ్లి విద్యార్థులకు బంద్ గురించి వివరించడంతో తరగతులను బహిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ కార్యదర్శి ఎస్‌కె ఆరిఫ్ మాట్లాడుతూ ఎందరో ప్రాణ త్యాగాలతో సాధించుకున్న విశాఖ ఉక్కును నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రయివేట్‌పరం చేయడాన్ని ఆపాలన్నారు. ఎస్ఎఫ్ఐ నాయకులు మన్సూర్, సూర్య, కోటి, దళపతి, భద్ర తదితరులున్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : విశాఖ ఉక్కు పరిరక్షణ, కడప ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, ఎఐఎస్ఎఫ్, పిడిఎస్‌యు, ఎఐఎస్ఎ, పిడిఎస్ఒ, ఎఐవైఎఫ్, ఎఐటిఎస్ఒ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన బంద్ కార్యక్రమం బుధవారం మండల ఎస్ఎఫ్ఐ కార్యదర్శి టి.వాసు ప్రశాంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, విశ్వనాథరావుపేట, కొండ బిట్రగుంట గ్రామంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల మండలంలోని ప్రభుత్వ, ప్రయివేటు, పాఠశాలల విద్యాసంస్థలను బంద్‌కు సహకరించాలని కోరినట్లు తెలిపారు. విశాఖ ఉక్కు కర్మాగారం పరిరక్షణ, కడప ఉక్కు కర్మగారం ఏర్పాటుకు ఆంధ్ర రాష్ట్రంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థి నాయకులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టామని, విద్యా సంస్థలు సంపూర్ణ మద్దతు తెలిపాయన్నారు. మండల ఎస్ఎఫ్ఐ ఉపాధ్యక్షుడు జగన్, మండల కమిటీ సభ్యులు ప్రదీప్, ధనుష్, చక్రవర్తి, తదితరులున్నారు.

ప్రజాశక్తి-మర్రిపాడు : విశాఖ ఉక్కు ప్రయివేటీకరణను నిరసిస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రయివేటు విద్యా సంస్థల బంద్‌ను విజయవంతం చేశారు. ఎందరో ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న ఉక్కు పరిశ్రమను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయివేటీకరణ చేయడాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలోని పలు ప్రభుత్వ సంస్థలను ప్రయివేటుపరం చేయడం దురదృష్టకరమన్నారు. రాష్ట్రంలో విద్యార్థులు యువకులు నిరుద్యోగులుగా మారారన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రయివేటీకరణను విరమించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-జలదంకి : విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రయివేటీకరణ వద్దంటూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బుధవారం బ్రాహ్మణ క్రాకలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. బ్రాహ్మణ క్రాకలోని జెడ్‌పి హైస్కూల్, శ్రీ విద్యానికేతన్, అన్ని ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలను మూసించి బంద్‌ను విజయవంతం చేశారు. జిల్లా ఎస్ఎఫ్ఐ కమిటీ మెంబర్ వాసు, జగన్, ప్రదీప్, అభి, రవి, మరియు జలదంకి కమిటీ మెంబర్స్ తదితరులు పాల్గొని ఈ బంద్‌ను విజయవంతం చేశారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : విశాఖ ఉక్కు ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ ఎస్ఎఫ్ఐ, విద్యార్థి సంఘాల పిలుపుమేరకు బుధవారం ఆత్మకూరులో విద్యాసంస్థల బంద్ ప్రశాంతంగా నిర్వహించారు. విద్యార్థి సంఘం సభ్యులు పట్టణంలోని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలను మూసివేసి విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అంటూ నినాదాలు చేశారు. అనంతరం ఎస్ఎఫ్ఐ కన్వీనర్ ఖాదర్ బాషా, కోకన్వీనర్ చక్రి మాట్లాడుతూ బిజెపి కేంద్రంలో అధికారాన్ని చేపట్టిన దగ్గర నుండి ప్రభుత్వరంగ సంస్థలను కార్పొరేట్లకు కట్టబెట్టడమే పనిగా చేస్తున్నారని ఆరోపించారు. ఆంధ్ర రాష్ట్రంలో ఆంధ్రుల ఆస్తిగా ఉంటున్న విశాఖ ఉక్కును ప్రయివేటీకరణను చేయడానికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. రాష్ట్ర ఖనిజాలను రాష్ట్ర ఆస్తిని ప్రజలు పోగొట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఆ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ తాము ఆత్మకూరు పట్టణంలోని అన్ని విద్యాసంస్థల బంద్ నిర్వహించినట్లు తెలిపారు. ముందస్తు ఇచ్చిన సమాచారం మేరకు పట్టణంలోని కొన్ని విద్యాసంస్థలు స్వచ్ఛందంగా మూసివేశారని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ టౌన్ కన్వీనర్ ఖాదర్ బాషా, కో కన్వీనర్ చక్రి, ఎఐఎస్ఎఫ్ టౌన్ సెక్రెటరీ యస్దాని, తదితరులు హాజరయ్యారు.

మంచినీరు సరఫరా చేయాలి

ప్రజాశక్తి - కావలి రూరల్

కావలి పట్టణంలో సుమారు వారం రోజుల నుండి నీటి సరఫరా లేనందున పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ అధికారులను నీటి సమస్యకు గల కారణాలను అడగగా పైపులైన్లు దెబ్బతిన్నాయని అందువల్ల నీటి సరఫరా ఆగి ఉందని చెబుతున్నారని తెలిపారు. వారం రోజులుగా నీటి సరఫరా లేకపోయినప్పటికీ మున్సిపల్ అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుందన్నారు. మంచినీటి సరఫరా పట్టణ ప్రజలకు పూర్తిగా అందించేందుకు మున్సిపల్ అధికారుల చర్యలు నామమాత్రంగానే ఉన్నాయని తెలిపారు. కావలి పట్టణ ప్రజలు నీటి కోసం తహతహలాడుతున్న ప్పటికీ మున్సిపల్ అధికారులు యుద్ధప్రాతిపదిక పై ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుందన్నారు. గతంలో నీటి సరఫరా అంతరాయం కలిగినప్పుడు గతంలో పనిచేసిన అధికారులు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేసే పరిస్థితి ఉండేదని, పట్టణంలో వెంగళరావునగర్, తుఫాన్ నగర్, బాలకృష్ణారెడ్డి నగర్, వైకుంఠపురం, ఇంకా అనేక ప్రాంతాలలో నిత్యం కూలి పనులు చేసుకుని జీవించే నిరుపేదలు ఉన్నారని తెలిపారు. ఒకపక్క వర్షాలు కురుస్తున్నప్పటికీ మరొక పక్క తాగడానికి కూడా తాగునీరు లేకపోవడంతో నీటి కోసం పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తెలిపారు. అధికారులు అధికార పార్టీ నేతలు మాది రాజన్న పాలన అని చెబుతూ ఒకపక్క ప్రచార ఆర్భాటాలు చేస్తున్నారే తప్ప కావలి పట్టణంలోని ప్రజా సమస్యలను పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి యుద్ధ ప్రాతిపదికపై నీటి సరఫరా చేయాలని సిపిఎం పార్టీగా డిమాండ్ చేశారు. నీటి సరఫరా జరగని పక్షంలో ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.

జగనన్న ఇళ్ల పనులు పరిశీలన

ప్రజాశక్తి-కావలి : కావలిలో చిరుజల్లులకే కూలిపోతున్న జగనన్న ఇళ్లను బుధవారం ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణ వేదిక బృందం పరిశీలించింది. ఈ బృందంలో వేదిక కన్వీనర్ కరవది భాస్కర్ సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ), జ్యోతి బాబురావు(టిడిపి), పసుపులేటి పెంచలయ్య (సిపిఎం), పొబ్బ సాయివిఠల్(జనసేన), బలిజేపల్లి వెంకటేశ్వర్లు(సిపిఐ), సునీలు, వేణు, గడే నాగార్జున తదితరులు పాల్గొన్నారు. జరుగుతున్న ఇళ్ల నిర్మాణాన్ని చూసి బృందం షాక్‌కు గురైంది. కట్టిన ఇళ్లకు క్యూరింగ్ లేకపోవడం, నాసిరకం రాయి, కల్తీ ఇసుక, నాసిరకం సిమెంటు, వాడకంతో ఇళ్ల నిర్మాణం జరుగుతున్నట్లుగా బృందం గుర్తించింది. ఇంత నాసిరకంగా నిర్మాణం చేస్తున్న ఇళ్లను పేదలకు ఎలా ఇస్తారని ఆవేదన వ్యక్తం చేశారు. చిరు జల్లులకే కూలిపోతుంటే ఒక మాదిరి గాలివానకు మొత్తం ఇల్లు నేలమట్టం అవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నాసిరకపు ఇళ్లల్లో నివసించబోయే పేదలకు ప్రాణాలు దక్కుతాయా అని ఆవేదన వ్యక్తం చేశారు. పిచ్చుక గూళ్లు, కాకుల గూళ్లు అయినా గట్టిగా ఉంటాయేమో కానీ జగనన్న ఇళ్లు మాత్రం పిట్టల గూళ్లు కంటే అన్యాయంగా ఉన్నాయన్నారు. ఇళ్లు కాదు ఊర్లు నిర్మిస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న జగన్, రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డిలు ఆచరణలో పేదలకు మృత్యు గృహాలను నిర్మిస్తున్నారని ఎద్దేవా చేశారు. పేదలకు ఇళ్లు నిర్మిస్తున్నామని పేరుమీద అంతులేని అవినీతికి తెర తీశారన్నారు. వారి లక్ష్యం పేదలకు ఇళ్లు కాదని ఆ డబ్బును అప్పనంగా దిగమింగడమే అసలు లక్ష్యం అని ఈ ఇళ్ల నిర్మాణాన్ని చూస్తే అర్థమవుతుందన్నారు. ఎంఎల్‌ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి తన బినామీలతో నాసిరకపు ఇళ్లు కట్టించి పెద్ద మొత్తంలో ప్రజల సొమ్ము లూటీకి తెగబడ్డాడన్నారు. ఈ ఇళ్ల నిర్మాణం చూస్తే పేదల పట్ల ఎంత శ్రద్ధ ఉందో అర్థమవుతుందన్నారు. క్యూరింగ్ పేరుతో బోర్లు వేసినట్లుగా బిల్లులు చేసుకున్నారని, మళ్లీ క్యూరింగ్ పేరుతో ట్యాంకర్లు తిప్పుతూ బిల్లులు చేసుకున్నారని ఆరోపించారు. ఆ ప్రయివేట్ ట్యాంకర్లకు మున్సిపల్ డ్రైవర్లను వాడుకుంటూ, పెద్ద ఎత్తున బిల్లులు చేసుకున్నారన్నారు. మున్సిపల్ ఖజానా అని, దోపిడీ దొంగలు లాగా దోచుకున్నారన్నారు. హౌసింగ్ బోర్డులో ఒక స్థాయి అధికారి కాంట్రాక్టర్ అవతారం ఎత్తి, నాసిరకపు ఇళ్లు కట్టి ప్రజల సొమ్మును నీకింత.. నాకింత.. పద్ధతిలో పంచుకున్నారన్నారు. జగనన్న ఇళ్ల లబ్ధిదారులు తక్షణమే తమ ఇళ్లను పరిశీలించి నాణ్యత గురించి ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. కూలుతున్న జగనన్న ఇళ్ల నిర్మాణంపై, నాణ్యత ప్రమాణాలపై, అవినీతి పై, జగనన్న లేఅవుట్ పేరుతో జరిగిన అక్రమ గ్రావెల్‌పై సిట్టింగ్ జడ్జీతో విచారణ జరిపించాలని ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణ వేదిక డిమాండ్ చేసింది.

ఇళ్ల పనులు పరిశీలిస్తున్న నాయకులు

వైసిపి పాలనలో ఘోరంగా రోడ్లు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : వైసిపి పరిపాలనలో రహదారుల పరిస్థితి అత్యంత ఘోరంగా మారాయని జనసేన మండల ప్రధాన కార్యదర్శి నడమల రవి కుమార్ విమర్శించారు. తోటపల్లిగూడూరు మండలం పేడూరులి దారుణంగా మారిన ఆర్ అండ్ బి రోడ్డు పై పడుకొని వద్ద నిరసన వ్యక్తం చేశారు. స్పందన కనిపించక పోతే జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు పాల్గొన్నారు.

విద్యుత్ కోసం రోడ్డెక్కిన రైతులు

ప్రజాశక్తి-జలదంకి

విద్యుత్ సరఫరా కోసం మండల రైతాంగం రోడ్డెక్కిన వైనం బుధవారం మండలంలోని కావలి - ఉదయగిరి రోడ్డుపై చోటు చేసుకుంది. 10 రోజుల నుండి తమ గ్రామాలకు విద్యుత్ సరఫరా లేదంటూ మండలంలోని నెహ్రూ నగర్ గిరిజన కాలనీ, అప్పారావు తోట గిరిజన కాలనీ, కర్కోరి పాలెం, జలదంకి, ఎల్లూర్ అగ్రహారం ఫీడర్ గ్రామాలకు చెందిన రైతులు ఆందోళన బాట చేపట్టారు. లింగరాజు అగ్రహారం ఫీడర్ మరమ్మతులకు గురి కావడం వల్ల పది రోజుల నుండి విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో రైతులు ఆందోళనకు దిగారు. రోడ్డుపై బైఠాయించి ఆ మార్గంలో నడిచే వాహనాలను నిలిపివేసి తమ ఆవేదనను వెలిబుచ్చారు. విద్యుత్ సరఫరా లేకపోవడం కారణంగా తాము సిద్ధం చేసుకున్న నారుమడులు ఎందుకు పనికి రాకుండా పోయాయని ఆవేదన వెలిబుచ్చారు. దాంతోపాటు తాగునీరు సరఫరా కూడా పూర్తిగా నిలిచిపోయి, నానా అవస్థలు పడుతున్నామని తమ దీనస్థితిని వెలిబుచ్చారు. విద్యుత్ సరఫరా లేని విషయాన్ని తాము ముందుగానే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లిన స్పందించలేదని వాపోయారు. దాంతో విధి లేని పరిస్థితులలో తాము రోడ్డెక్కి ఆందోళన బాట పట్టాల్సి వచ్చిందని వాపోయారు. ఉన్నత అధికారులైన స్పందించి తమ గ్రామాలకు విద్యుత్ పునరుద్ధరణ చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని అభ్యర్థించారు. విద్యుత్ సరఫరా ఆగిపోవడంతో తమ గోడును సంబంధిత అధికారులకు విన్నవించుకున్న వారిలో స్పందన కరువైందని ఆవేదన వెలగక్కారు. ఈ విషయంపై రైతాంగం జలదంకి సబ్‌స్టేషన్ అధికారులను ప్రశ్నించగా మీ ప్రాంతానికి చెందిన లైన్‌మెన్ నియామకం 6 నెలల నుండి జరగని కారణంగా మీకు ఈ దుస్థితి ఏర్పడిందని అధికారులు అంటున్నారని రైతులు వాపోయారు. ఈ విషయం ప్రభుత్వం ఉన్నత అధికారులకు సంబంధించిన విషయం కాబట్టి ఇందులో తామేమి జోక్యం చేసుకోలేమంటూ సబ్‌స్టేషన్ అధికారులు నిర్లక్ష్యంగా సమాధానాలు చెపుతున్నారని రైతులు ఆరోపించారు. ఈ నేపథ్యంలో తాము తమ సమస్యను ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు రోడ్డుపై బైఠాయించాల్సి వచ్చిందన్నారు. రైతులు ఆందోళనతో కావలి ఉదయగిరి రోడ్డుపై వాహనాలు పూర్తిగా నిలిచిపోయాయి. దాంతో స్థానిక ఎస్ఐ పి.ఆదిలక్ష్మి తమ సిబ్బందితో కలిసి రైతులకు నచ్చచెప్పి ఈ విషయాన్ని జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్తామని తగిన న్యాయం చేస్తామని వారికి హామీనిచ్చారు. కార్యక్రమంలో కుట్టుబోయిన కృష్ణ, చలంచర్ల రాంబాబు, పసల రమేష్, లెక్కల మాల్యాద్రి రెడ్డి, గోసు మధు, పసల రామయ్య, పొట్లూరి ధనయ్య, పొట్లూరి శ్రీనయ్య, కొమరగిరి శ్రీనయ్య, డేగ వెంకటేశ్వర్లు, కొమరగిరి అల్లూరయ్య, కసుకుర్తి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుపై బైఠాయించిన రైతులు

గ్రామాల అభివృద్ధికి సహకరించాలి

ప్రజాశక్తి-వరికుంటపాడు

మండలంలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలకు అధికారులు, ప్రజా ప్రతినిధులు సహకరించాలని ఎంపిపి గవదకట్ల వెంకట లక్ష్మమ్మ కోరారు. బుధవారం వరికుంటపాడు స్త్రీ శక్తి భవనంలో ఎంపిపి గవదకట్ల వెంకట లక్ష్మమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి సహకరించి ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను పరిష్కరించాలని అధికారులను కోరి, పలు సూచనలు సూచించారు. ముఖ్యంగా గ్రామాల్లో తాగునీరు, విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఆయా శాఖల అధికారులకు సూచించారు. ముందుగా వివిధ శాఖల అధికారులు ఆయా శాఖల పురోగతిపై మాట్లాడారు. అనంతరం దుత్తలూరు ఎస్ఐ ఎన్.ప్రభాకర్ తన సిబ్బంది బందోబస్తు నడుమ సజావుగా మండల సర్వసభ్య సమావేశం ముగింపు చేశారు. కార్యక్రమంలో ఎంపిడిఒ శ్రీదేవి, తహశీల్దార్ మల్లిఖార్జున, వైస్ ఎంపిపి మధు, సొసైటీ అధ్యక్షులు రామాంజనేయులు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనులు చేపట్టాలి

ప్రజాశక్తి-దగదర్తి : గ్రామాల్లో పారిశుధ్య పనుల నిర్వహణపై అధికారులతో ఎంపిపి తాళ్లూరు ప్రసాద్ నాయుడు బుధవారం తన ఛాంబర్‌లో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు మొదలవడంతో గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి ఉంచి ఎప్పటికప్పుడు బ్లీచింగు చల్లుతూ రోడ్లపై మురుగనీరు లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. వర్షాల దెబ్బ దోమలు విజృంభించడంతో ప్రజలను కుట్టి డెంగీ, చికున్‌గున్యా, విషజ్వరాలు ప్రబలే అవకాశం ఎక్కువగా ఉందని, అందువల్ల గ్రామంలో పరిశుభ్రతను పాటించాలని ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి వెంకటయ్య, ఇన్‌ఛార్జి ఎంపిడిఒ వెంకటరమణమ్మ, అధికారులు పాల్గొన్నారు.

వలంటీర్ పోస్టులకు దరఖాస్తులు

ప్రజాశక్తి-వరికుంటపాడు

మండలంలోని వివిధ సచివాలయాల పరిధిలోని గ్రామ పంచాయతీలో ఖాళీగా ఉన్న వలంటీర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఎంపిడిఒ చేవూరి శ్రీదేవి ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని 14 గ్రామ వలంటీర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. అర్హులైన అభ్యర్థులు 9వ తేదీ లోపు ఆన్‌లైన్లో దరఖాస్తులు దాఖలా చేసుకోవచ్చన్నారు. వారికి 10న ఇంటర్వ్యూలు నిర్వహించి 13న పోస్టింగ్ ఇస్తామన్నారు.

10న డయల్ యువర్ డిఎం

ప్రజాశక్తి-ఉదయగిరి

ఉదయగిరి ఆర్‌టిసి డిపో పరిధిలో తిరుగుతున్న బస్సు సర్వీసుల గురించి, ఆర్‌టిసి అందిస్తున్న లాజిస్టిక్ సేవలు గురించి ప్రజలు తమ అభిప్రాయాన్ని సూచనలను తెలియజేసేందుకు 10వ తేదీ డయల్ యువర్ డిఎం కార్యక్రమం ప్రారంభించినట్లు డిఎం శ్రీనివాసరావు ప్రకటనలో తెలిపారు. శుక్రవారం సాయంత్రం మూడు గంటల నుంచి నాలుగు గంటల వరకు ఒక గంటపాటు ప్రయాణికుల సలహాలు సూచనలు ఫిర్యాదులు కూడా స్వీకరించబడునని ఆయన తెలిపారు. 9955225095 నంబర్‌కు ఫోన్ చేసి మాట్లాడగలరని ఆయన కోరారు.

17న టిడిపి రౌండ్ టేబుల్ సమాశం

ప్రజాశక్తి-నెల్లూరు : టిడిపి బిసి విభాగం ఆధ్వర్యంలో "బిసిలకు ప్రభుత్వ నమ్మకద్రోహంపై ఐక్య పోరాటం" పేరిట నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని బిసి నేతలలో నవంబర్ 17న రౌండ్ టేబుల్ సమావేశం జరగనుందని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర పేర్కొన్నారు. ఈ సమావేశం నిర్వహణ, సంబంధిత ఏర్పాట్ల గురించి చర్చించేందుకు స్థానిక బిసి నాయకులతో మాగుంట లే అవుట్‌లోని ఆయన స్వగృహంలో సమావేశం నిర్వహించారు. సమావేశంలో సెల్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ జెడ్.శివప్రసాద్, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర రెడ్డి, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి చెంచలబాబు యాదవ్, రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్ర, ముదిరాజ్ సాధికార జిల్లా అధ్యక్షుడు పి.ఎల్.రావు, మాజీ ఆప్కాబ్ చైర్మన్ కొండూరు పోలిశెట్టి, అన్నం దయాకర్ గౌడ్, శ్రీపతి బాబు, మునిస్వామి పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే భావితరాలకు భవిష్యత్తు



ప్రజాశక్తి-ఉదయగిరి

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతోనే భావితరాల భవిష్యత్తు సాధ్యమని టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి మాజీ జెడ్‌పి చైర్మన్ చెంచలబాబు యాదవ్ పేర్కొన్నారు. గురువారం స్థానిక కావలి రోడ్డు ఎస్‌టి కాలనీలో బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భావితరాల పిల్లలకు, రాష్ట్రానికి భవిష్యత్ గ్యారెంటీ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఇవ్వలేదని, అది ఒక్క నారా చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. పేదవాడిని ధనేకుడిని చేసే సత్తా చంద్రబాబుకు ఉందని, రాష్ట్రం రూ.13 లక్షల కోట్లతో అప్పుల ఊబిలో నెట్టి సంక్షేమం అభివృద్ధిని మరిచిన ఘనత జగన్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. ఈనాటికీ కాలనీల్లో టిడిపి చేపట్టిన రహదారులు గృహాలు దర్శనమిస్తున్నాయి తప్ప ఈ ప్రభుత్వంలో చేపట్టిన ఏ ఒక్క అభివృద్ధి కనపడలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసిపి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలకు ప్రలోభాలకు గురవ్వదన్నారు. సంక్షేమం పేరుతో నిత్యావసర వస్తువులు పెట్రోలు, గ్యాస్, కరెంట్ ధరలు 6 నుండి 9 దఫాలుగా అధిక రేట్లను పెంచి సామాన్యుల నడ్డి విరుస్తున్నారన్నారు. ఇలాంటి ముఖ్యమంత్రి 2024లో తగిన బుద్ధి చెప్పాలని రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, ఉదయగిరి మరింతగా అభివృద్ధి చెందాలన్నా చంద్రబాబు నాయుడు, మాజీ ఎంఎల్ఎ బొల్లినేని వెంకట రామారావు గెలిపించుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ చింతనబోయిన బయన్న, మైనార్టీ నాయకులు రియాజ్, ఓబుల్ రెడ్డి, బొజ్జ నరసింహులు, రాజా నాయుడు, స్థానికులు పాల్గొన్నారు.

General Notice
కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు
S.O.P.No. 2/2023

అత్తింటి @ అత్తంటి వెంకటేశ్వర్లు
అత్తింటి @ అత్తంటి రజిత @ అజిత చౌదరి - పిటీషనర్లు

Vs

Nil - రెస్పాండెంటు

To,
The Villagers,
Oguru Village, Kandukur Mandal,
SPSR Nellore District.

అయ్యా :-

1వ పిటీషనరు గారి భార్య, 2వ పిటీషనరు గారి తల్లి గారు అయిన చనిపోయిన అత్తింటి సులోచన గారికి చెందిన పిటీషను షెడ్యూలు దాఖలా దావా బాకీ రాబట్టుకొనుటకు సదరు అత్తింటి సులోచన గారి సక్ససర్స్‌గా పిటీషనర్లను డిక్లెర్ చేసి సక్ససన్ సర్టిఫికేట్ గ్రాంట్ చేయమని కోరి పై పిటీషను దాఖలు చేసివున్నారు. సదరు విషయమై ఎవ్వరికైనను ఎటువంటి అభ్యంతరములు ఉన్నచో **తేది: 16-11-2023** న పై కోర్టు వారి ఎదుట తెలుపుకొనవలెను. లేనియెడల ఎవరికి ఎటువంటి అభ్యంతరం లేనట్లుగా భావించి పై పిటిషన్ తీర్మానించుదురు.

By Order of Court
V. Sridhar Naidu, B.Com., B.L.,
Advocate for Petitioners, Kandukur
Cell No: **98494 59336**

డాక్యుమెంట్ పోయినది

డాక్యుమెంటు నెం.456/2010 గల ఒరిజినల్ డాక్యుమెంటు హైదరాబాద్ నుండి నెల్లూరుకి హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్‌లో వస్తుండగా **తే31-10-2023ది సాయంత్రం 4:30** నుండి నెల్లూరుకి **తే1-11-2023ది తెల్లవారుజామున 2.30 గం॥ల** నుండి **3.00 గం॥ల** మధ్యలో ట్రైన్ దిగి వెళుతుండగా నా డాక్యుమెంట్స్ పోయాయి. కావున ఎవ్వరికైనా దొరికినచో దయచేసి ఈ నెంబర్‌కి **92971 50490** తెలుపుగలరు.

మాదిరాజు రమాదేవి
భర్త సత్యనారాయణ రావు
డోర్ నెం.14/1, భజనకోయిల్ స్ట్రీట్,
పొన్నిఅమ్మిన్ మేడ్, చెన్నై-600110.

III rd Court
BEFORE THE MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL AT CHENNAI
MCOP NO. 2534 OF 2023

Medepalli Prasad ......Petitioner

Vs

1. Satheesh Kumar Dornadula ......1st Respondent
2. Royal Sundaram General Insurance, Co, Ltd .....2nd Respondent

TO
Satheesh Kumar Dornadula,
S/o Narayana Reddy, No. 12-18-/16, Dornadula Street, Atmakur, Nellore Dt. A.P, PIN-524322.
....1st Respondent

Take notice that the above case is posted to 06.01.2024 at 10.30am before the Hon'ble IIIrd Judge of Motor Accident Claims Tribunal, Chennai for your appearance either in person or through pleader without fail or otherwise the matter will be decided in your absence.

Sd L. MOHAN RAO
ADVOCATE, CHENNAI
Counsel for the Petitioner

ఒరిజినల్ పట్టా పోయినది

నా క్లయింటు **చక్కిలాల వసంతమ్మ,** భర్త **రామమూర్తి,** బి.వి.నగర్, నెల్లూరు సిటీ, **తేది: 3-11-2023** న నెల్లూరు ఆర్.టి.సి. బస్టాండు నుండి ట్రంక్ రోడ్డుకు ఒరిజినల్ పట్టా నెల్లూరు బిట్-1, ప్లాటు నెం. **109,** కొండాయపాళెం గ్రామం, సర్వే నెం.**451** లో ఫైల్ నెం.**RC626/68** జెరాక్స్ కొరకు తీసుకొని పోవుచుండగా మార్గమధ్యలో జారిపడిపోయినది. ఈ ఒరిజినల్ పట్టా ఎవ్వరికైనా దొరికినయెడల ఈ క్రింది అడ్రస్సుకు తెలిపిన తగిన పారితోషికం పొందగలరు.

తిరుమలశెట్టి జగన్‌మోహన్, బి.కాం., బి.ఎల్., న్యాయవాది, డోర్ నెం. 24-1-334, రొట్టెల వీధి, మూలాపేట, నెల్లూరు. సెల్: **98490 82019**

In the Court of the I Addl. Junior Civil Judge : Nellore
O.S.No. 886 / 2019

State Bank of India, RASMEC & SARC, Vedayapalem, Nellore, - Plaintiff

Vs

Chokkavarapu Srinivasa Rao - Defendant

Notice to Defendant

Chokkavarapu Srinivasa Rao,
S/o **Suryanarayana,** Flat No.104,
Ujwala Dwarakamai Apartment,
NGO Colony, B.V.Nagar,
SPSR Nellore.

పై నెంబరున వాది మీ నుండి లోన్ బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే17-11-2023ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

జి.వి.ఎల్. నాగమణి, బి.ఎ., బి.ఎల్.,
వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.